ఆంధ్రజ్యోతి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

# మహానుభావుడు బిరుదురాజు రామరాజు

రవీంద్రభారతి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మహానుభావుడు బిరుదురాజు రామరాజు అని తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండి నిత్యానందరావు అన్నారు. బుధవారం తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు బాషా నిలయం సంయుక్తాధ్వర్యంలో బిరుదురాజు రామరాజు శతజయంతి వేడకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిరుదురాజు రామరాజు సారస్వత వ్యాసములు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామరాజు జానపదాన్ని అక్షరాభిషేకం చేసి జానపదం జ్ఞానపదం అంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధనలు జరిపారని గుర్తుచేశారు. జానపద కావ్యాలను వెలుగులోకి తెచ్చిన ఘనత ఆయనదని అన్నారు. ఈ తరం యువత రామరాజును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు, ప్రముఖ సాహితీవేత్త సి.మృణాళిని, ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్, లీలావతి, పాకనాటి జ్యోతి కంచి విజయలక్ష్మి, లక్ష్మణ చక్రవర్తి, విద్యావతి, గౌరీశంకర్, నంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.